# విపత్తులపై అవగాహన ఉండాలి

- కలెక్టర్ ఉదయ్‌కుమార్ • కలెక్టరేట్‌లో మాక్‌డ్రిల్

మాక్‌డ్రిల్‌ని ర్వహిస్తున్న టెన్త్ బెటాలియన్‌స భ్యులు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 10 : అణు విపత్కర ఘటనల్లో ప్రాణ నష్టం జరుగకుండా ఏవిధంగా వ్యవహరించాలో అధికారులను, ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన ఉండాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. సమీకృత కలెక్టరేట్ ఆవరణలో రసాయన, జీవ, రేడియోలాజికల్, అణు విపత్తులు, కాలుష్యం, ఆపదలు, పేలుళ్ల సమయంలో ప్రాణనష్టం సంభవించకుండా వ్యవహరించాల్సిన అంశాలపై అణు విపత్తుల నిర్వహణ రెస్పాన్స్ ఫోర్స్, జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారుల బృందం శనివారం మాక్ డ్రిల్ నిర్వహించారు. దామోదర్‌సింగ్, గౌరవ్‌యాదవ్ సభ్యులతో కూడిన టెన్త్ బెటాలియన్ బృందంతో అణు కాలుష్య పదార్థాలను నిర్వీర్యం చేయడం, ప్రాణనష్టం జరిగినప్పుడు ఎలా స్పందించాలి? రేడియేషన్ హెచ్చరికలను ఎలా గుర్తించాలో ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తు సంభవించినపుడు ప్రాణనష్టం జరుగకుండా, వైద్యం, రెవెన్యూ, తదితర శాఖలు సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రపంచంలో జరుగుతున్న న్యూక్లియర్, బయోవార్‌ను ఎదుర్కొనేందుకు గానూ ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో మాక్‌డ్రిల్ నిర్వహించినట్లు కలెక్టర్ వివరించారు. విష, కాలుష్య వాయువులపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించి చైతన్య పరచాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు, జిల్లా అగ్నిమాపక అధికారి కృష్ణమూర్తి, అన్ని శాఖల జిల్లా అధికారులు, కార్యాలయాల సిబ్బంది, ఎన్‌డీఆర్‌ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

అధికారులకుసూ చనలుచేస్తున్నకలె క్టర్‌ఉ దయ్‌కుమార్

ఉత్సవ విగ్రహానికిచ క్రతీర్థ స్నానం చేస్తున్నఅర్చకులు

స్వామి వారిని దర్శనం చేసుకుంటున్న భక్తులు

## ముగిసిన ఊర్కొండ అంజన్న బ్రహ్మోత్సవాలు

- ఉత్సవ విగ్రహానికిచ క్రతీర్థ స్నానం.. • భక్తిశ్రద్ధలతో స్వామివారిఊరే గింపు

ఊర్కొండ, ఫిబ్రవరి 10 : ఊర్కొండలో పబ్బతి ఆంజనేయునికి ఏడు రోజులుగా పూజలందుకొని శనివారం చివరిరోజూ ఉత్సవ మూర్తికి చక్రతీర్థ స్నానంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిదులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి అర్చకులచే ఉదయం నుంచి పూజలు 11 గంటలకు ఉత్సవమూర్తితో చక్రతీర్థస్నానం, అభిషేకం, అష్టోత్తరనామాలు మంత్ర పుష్పం తదితర పూజలు చేశారు. సాయంత్రం ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామపెద్దలు, పాటు భజన మండలి సభ్యులు ఉత్సవమూర్తితో ఊ రేగింపుగా మంగళహారతులతో భజనలు చేసుకుంటూ అర్చకుల గృహానికి తీసుకెళ్లారు.

## నేడు కోటమైసమ్మకుఊర బోనాలు

కొల్లాపూర్, ఫిబ్రవరి 10: పట్టణంలో గ్రామ దేవత ఈదమ్మ తల్లి ఉత్సవాలకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఈనెల 11వ తేదీ నుంచి మార్చి 12వ తేదీ వరకు జాతర మహోత్సవాలు జరుగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలో గ్రామదేవత కోటమైసమ్మకు ప్రజలు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులను చెల్లించుకుంటారు. 12వ తేదీన సోమవారం పోచమ్మదేవతకు ఊరబోనాలు, 13న మంగళవారం ఈదమ్మదేవతకు బోనాలతో మొక్కులు చెల్లించుకుంటారు. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టం సిడె 20వ తేదీన, 27న సిద్ధులవారం, మార్చి 5వ తేదీన పచ్చికుండ వారం, 12న నెలపూజ కార్యక్రమంతో ఈదమ్మ తల్లి ఉత్సవాలు ముగుస్తాయి.

## శనైశ్చరుడికి ప్రత్యేక పూజలు

శనైశ్చరుడికిపూ జలు చేస్తున్న భక్తులు

బిజినేపల్లి, ఫిబ్రవరి 10 : నందివడ్డెమాన్‌లో వెలిసిన శనైశ్చరుడికి శనివారం మాఘ మాసం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లటి వస్త్రాలు ధరించి స్వామివారికి నువ్వులనూనె, జిల్లెడుపూలు, నువ్వులతో అభిషేకాలు చేసి దోషాలను తొలగించాలని వేడుకున్నారు. నందీశ్వరాలయంలో శివస్వాములు, భక్తులు రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, పంచామృతాభిషేకా లు, గణపతిపూజ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు విశ్వనాథశాస్త్రి, భక్తులు ఉన్నారు.

## 9వ వార్డులో ప్రత్యేక కౌంటర్

కొల్లాపూర్, ఫిబ్రవరి 10 : ఆరుగ్యారెంటీల్లో భాగంగా గృహజ్యోతి పథకం కింద 200యూనిట్ల ఉచితవిద్యుత్ కోసం అర్హులైన లబ్ధిదారుల కోసం పట్టణంలోని 9వ వార్డులో ప్ర త్యేక కౌంటర్‌ను శనివారం మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు. ఆ వార్డు కౌన్సిలర్ నయీం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందుబాటులో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశా రు. అర్హులైనవారి నుంచి విద్యుత్ అధికారులతో కలిసి కౌన్సిలర్ పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ సొంతఇల్లు, లేదా అద్దెఇల్లు, ఎవ్వరైనా సరే లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్నజెడ్పీటీసీఅను రాధ

అమ్రాబాద్, ఫిబ్రవరి 10 : విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జెడ్పీటీసీ అనురాధ అన్నారు. మండలకేంద్రంలోని జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుధారాణి అధ్యక్షతన శనివారం ఏర్పాటుచేసిన వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాగా చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. వి ద్యార్థుల చదువుకు పూర్తిస్థాయి లో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థు లు ఆటాపాటలతో అలరించగా ప్రతిభ కనబర్చిన వాళ్లకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ప్రణీత, ఎంపీటీసీ రామాంజనేయులు, శోభ, వెంకట య్య, రేణయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 10 : బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్ జయంతిని ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని కోరుతూ ఆర్డీవో గోపీరాంకు బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఆర్డీవోను కలిసిన వారిలో మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పత్యానాయక్, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యుడు శ్రీనూనాయక్, బీజేవైఎం సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ చందూలాల్, నాయకులు ఉన్నారు.

## చెంచుల జీవనోపాధికి కృషి చేయాలి

- కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 10 : ప్రధాన మంత్రి జన్‌మన్ యోజన ద్వారా జిల్లాలోని చెంచులకు మెరుగైన జీవనోపాధి కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అటవీ, గిరిజన, పంచాయతీరాజ్, విద్యుత్, ఇంజినీరింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ శనివారం సమావేశమయ్యారు. పీఎం జన్‌మన్ యోజనలో భాగంగా చెంచులు నివసించే ప్రాంతాల్లో మంచినీటి సౌకర్యం, సీసీ రోడ్ల నిర్మాణం, వీధిలైట్లు, అవసరమైన గుడాలకు అంగన్‌వాడీ సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఇల్లు లేని వారికి ఇండ్లు నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. ఆధార్ లేని వారిని గుర్తించి వారికి తక్షణమే ఆధార్‌కార్డు జారీ చేయాలని ఆదేశించారు. కుల ధృవీకరణ పత్రాలు ఇప్పించాలని, పీఎం కిసాన్, జన్‌ధన్ ఖాతాలను తెరిపించాలని, ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలు వారికి వర్తించేలా చేయాలని ఆదేశించారు. చెంచులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలను ఈనెల 15వ తేదీలోగా సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి కమలాకర్‌రెడ్డి, డీఆర్‌డీఏ నర్సింగరావు, డీపీవో కృష్ణ, ఐటీడీఏ ప్రాజెక్టు మేనేజర్ జాఫర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'పల్స్ పోలియో'ను విజయవంతం చేయాలి

- డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 10 : పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్ అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి ఆధ్వర్యంలో 'పల్స్ పోలియో' నిర్వహణపై శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 3న నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల వైద్యులు, సూపర్‌వైజర్లకు శనివారం అవగాహన కల్పించారు. ఐదేండ్లలోపు చిన్నారులందరికీ.. ఇటుక బట్టీలు, వలస కూలీలు, సంచార జీవనం చేసే పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిరవికుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాసు ఉన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్

## కందనూలు ఆర్డీవోగా సురేశ్

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 10 : నాగర్‌కర్నూల్ ఆర్డీవోగా కే.సురేశ్ నియామకమయ్యారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఆర్డీవో రాంరెడ్డి బదిలీ కాగా అతడి స్థానంలో ఆసిఫాబాద్‌లో పని చేస్తున్న సురేశ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్డీవోగా సురేశ్ సోమవారం బాధ్యతలు చేపట్టనున్నారు.

## 'ప్రమాద బీమా'కు వివరాల నమోదు చేయాలి

- జిల్లా మత్స్యశాఖాధికారి లక్ష్మప్ప

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 10: ప్రమాద బీమా కోసం జిల్లాలోని మత్స్య సహకార సంఘం సభ్యులు, డిండి, శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో చేపల పట్టే లైసెన్స్‌దారులు వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా మత్స్య శాఖాధికారి లక్ష్మప్ప పేర్కొన్నారు. వృత్తిలో భాగంగా ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తుందని, గుర్తింపు పొందిన సభ్యులందరూ తమ వివరాలతోపాటు వారి నామినీ, బ్యాంకు ఖాతా వివరాలను జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో t-matsya ఆన్‌లైన్ పోర్టల్‌లో విధిగా నమోదు చేసుకోవాలన్నారు. వివరాలు నమోదు చేయని వారు ప్రమాదవశాత్తు మరణించినా బాధిత కుటుంబానికి ఎలాంటి ఎక్స్‌గ్రేషియా అందదని స్పష్టం చేశారు. 2024-25 ఏడాదికి సంబంధించిన జాబితాను ఏప్రిల్‌లో ఇన్సూరెన్స్ కార్యాలయానికి పంపాల్సి ఉంటుందన్నారు. మార్చి 15వ తేదీలోగా గుర్తింపు పొందిన సంఘం సభ్యుల వివరాలను జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో సరిచూసుకోవాలన్నారు. వివరాలకు మత్స్యశాఖ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

## ఆర్థికసాయం అందజేత

ఊర్కొండ, ఫిబ్రవరి 10: మండలంలోని ఇప్పపహాడ్‌కు చెందిన ప్రమీలమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. మాజీసర్పంచ్ బాలస్వామి ద్వారా విషయం తెలుసుకున్న జిల్లా కబడ్డీ, కరాటే అధ్యక్షుడు, జనార్దన్‌రెడ్డి, వారితో పాటు ఊర్కొండపేట ఆలయ మాజీ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి రూ.5వేలు వారి కుటుంబానికి గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో బచ్చయ్య పాల్గొన్నారు.

### కల్వకుర్తిలో...

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 10 : మండలంలోని జిల్లెలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన యాదగిరి కుటుంబాన్ని మాజీ సర్పంచు రాములు నాయకులు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి రూ.5వేల నగదు, క్వింటా బియ్యం, గ్యాస్ సిలిండర్ అందించి ఓదార్చారు. కార్యక్రమంలో దామోదర్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, రవిగౌడ్ ఉన్నారు.

# బడ్జెట్‌లో విద్యారంగానికి అరకొర నిధులు

కొల్లాపూర్, ఫిబ్రవరి 10: సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించి చేతులు దులుపుకోవడం కాదని, బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి బడ్జెట్‌ను పెంచాలని బీఆర్‌ఎస్వీ జిల్లా నాయకుడు శేఖర్ శనివారం ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, కానీ రూ.31,389 కోట్లు మాత్రమే కేటాయించించారు. మొత్తం రూ.2,75,891కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో ఇది కేవలం 11.3శాతం నిధులు మాత్రమేనని శేఖర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. మొదటి నుంచి విద్యావేత్తలు మేధావులు విద్యార్థి సంఘాలు విద్యారంగం బాగుపడాలంటే కనీసం విద్యారంగానికి 30శాతం కేటాయించాలని ఆయన డిమాండ్‌చేశారు.

### రాష్ట్ర బడ్జెట్‌లో అన్యాయం

వెల్దండ, ఫిబ్రవరి 10 : రాష్ట్ర విద్యా రం గానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చే సిందని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు సంతోశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఒక మాట చెప్పి అధికారంలోకి వచ్చి మాట మార్చడం సరికాదన్నా రు. విద్యరంగాన్ని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. మరిన్ని నిధులు కేటాయించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్త ఆందోళన చేస్తామన్నారు.

### 'దివ్యాంగులకు పైసా కేటాయించలేదు'

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 10 : తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్‌అకౌంట్ బడ్జెట్‌లో తమ సంక్షేమానికి ఒక్క పైసా కూడా కేటాయించకుండా మోసం చేసిందని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు గౌతమ్, బాలీశ్వర్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం చెప్పిన విధంగా పింఛన్ పెంచేందుకు నిధులు ఎందుకు కేటాయించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తామని చెప్పిన సర్కారు బడ్జెట్‌లో ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## జ్ఞాన సరస్వతి ఆలయ బ్రహ్మోత్సవాలు షురూ

సరస్వతీఆ లయంలో పూజలో పాల్గొన్న భక్తులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 10 : జిల్లా కేంద్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ బ్రహ్మోత్సవాలు శనివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ప్రధాన అర్చకుడు నవీన్‌కుమార్ నిత్య పూజలతోపాటు ధ్వజారోహణం, అఖండ దీపారాధన, గోపూజ పుణ్యాహవాచనం, రక్షాధారణ, మండపారాధన, యోగిని మంటపం, నవగ్రహ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 10గంటలకు నవగ్రహ హోమం, గోశాలలో గోషాద్మావ్రతం సామూహికంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ విశ్వనాథం, కమిటీ సభ్యులు నారాయణరెడ్డి, ఇందుమతి పాల్గొన్నారు.

## ఎంఫిల్ గ్రహీతకు సన్మానం

శివుడినుస న్మానిస్తున్నప్రిన్సిపాల్, సిబ్బంది

కొల్లాపూర్, ఫిబ్రవరి 10 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చరిత్ర ఉపన్యాసకులుగా విధులు నిర్వహిస్తున్న దాసరి శివుడు హైదరాబాద్ పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం నుంచి ఆచార్య భూక్యా బాబురావు పర్యవేక్షణలో 'శ్రీరంగాపూర్ చరిత్ర సంస్కృతి' అనే అంశంపై పరిశోధన చేసి మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ (ఎంఫిల్) పట్టా పొందాడు. ఈ సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్, వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్‌తోపాటు, కళాశాల సిబ్బంది,విద్యార్థులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## పాలమూరు అధ్యాపకుడికి డాక్టరేట్

పట్టాఅం దుకుంటున్నకరు ణాకర్‌రెడ్డి

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 10 : మండల కేంద్రానికి చెందిన కరుణాకర్‌రెడ్డి పాలమూరు విశ్వవిద్యాలయంలో కొన్నేండ్లుగా అధ్యాపకుడిగా సేవలు అందిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ మధుమతి పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేసి పట్టా పొందారు. దీంతో కరుణాకర్‌రెడ్డిని మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సింహ, రఘుపతిరెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి అభినందించారు.

## 'మహాభోగ్ బండార్'కు మాజీ ఎమ్మెల్సీకి ఆహ్వానం

కొల్లాపూర్, ఫిబ్రవరి 10 : కొల్లాపూర్‌లో ఈనెల 17న నిర్వహించనున్న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు, మహాభోగ్‌బండార్ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ గిరిజన నాయకుడు, సభావట్ రాములు నాయక్ ముఖ్యఅతిథిగా రావాలని కొల్లాపూర్ గిరిజన సంఘం నాయకులు శనివారం హైదరాబాద్‌లో కలిసి ఆహ్వానించారు. ఉత్సవాలకు తప్పకుం డా హాజరువుతానని హామీ ఇచ్చినట్లు మాజీ జెడ్పీటీసీ హన్మంత్‌నాయక్ తెలిపారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో మాజీ సర్పంచు గోపినాయక్, నాయకులు శంకర్ నాయక్, జీవీఎస్ రాష్ట్ర నాయకుడు గణేశ్‌నాయక్, శ్రీనూనాయక్ తదితరులు ఉన్నారు.

## సారా పట్టివేత

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 10 : రూట్ వాచ్‌లో భాగంగా పోలీసులు ఆరు లీటర్ల సారా పట్టుకున్న ఘటన అచ్చంపేట మండలంలోని దర్శన్‌గడ్డ శివారులో చోటు చేసుకున్నది. ఎక్సైజ్ సీఐ కృష్ణయ్య కథనం మేరకు.. దర్శన్‌గడ్డ శివారులో శనివారం తెల్లవారుజామున ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో పట్టణానికి చెందిన రవి స్కూటీపై 6 లీటర్ల సారా తరలిస్తూ పట్టుబడినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్సై బాలరాజు, సతీశ్‌కుమార్, సిబ్బంది నవీన్, బంతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి హెచ్‌ఎంకు గాయాలు

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 10 : బైక్ అదుపు తప్పి హెచ్‌ఎంకు గాయాలైన ఘటన మండలంలోని ఇందిరానగర్ తండా సమీపంలో చోటు చేసుకున్నది. వివరాలిలా.. తిమ్మాజిపేట మండలం ఇప్పలపల్లి యూపీఎస్‌లో హెచ్‌ఎంగా పనిచేస్తున్న శ్రీనివాసులు శనివారం ఉదయం బైక్‌పై పాఠశాలకు బయలుదేరాడు. ఈక్రమంలో ఇందిరానగర్ తండా సమీపానికి రాగానే బైక్ అదుపు తప్పి కింద పడడంతో కాలు విరిగింది. కాగా అతడిని మహబూబ్‌నగర్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

## వేరుశనగ పంటకు నిప్పు

- రూ.3లక్షలు ఆస్తి నష్టం

లింగాల, ఫిబ్రవరి 10 : మండలంలోని కోమటికుంట గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తులు వేరుశనగ పంటకు నిప్పుపెట్టిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకున్నది. బాధిత రైతు కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గడ్డం కాశన్న వేరుశనగ పంటను తెంపి నూర్పిడి చేసి కుప్పగా పోసి ఇంటికెళ్లాడు. ఇదే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వేరుశనగ కుప్పకు నిప్పు పెట్టడంతో 35క్వింటాళ్లు కాలిపోయాయి. రైతు తిరిగి వచ్చి చూడగా, పంట పూర్తిగా కాలిపోయింది. కాలిపోయిన పంట విలువ రూ.3లక్షల వరకు ఉంటుందని, తమను ఆదుకోవాలని బాధిత రైతు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. పంటకు నిప్పుపెట్టిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలిస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

తాడూరు, ఫిబ్రవరి 10 : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లాస్‌మేట్ క్లబ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు రాజయ్య, ఫౌండర్ రాఘవేందర్ మాట్లాడారు. గతేడాది జీపీఏ 10సాధించి నటెన్త్ విద్యార్థులకు బహుమతులు అందజేశామని, ఈసారి కూడా అందిస్తామన్నారు.

**నడింపల్లిలో..**

అచ్చంపేట టౌన్, ఫిబ్రవరి 10 : మండలంలోని నడింపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్లాస్‌మేట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షాప్యాడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యుడు గోపాల్‌నాయక్, వనజాశివశంకర్ తెలిపారు.

## సీఐకి సన్మానం

అచ్చంపేట టౌన్, ఫిబ్రవరి 10 : అచ్చంపేట సీఐగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్‌ను ప్రజా సంఘాల నేతలు శనివారం కలిశారు. ఈ సందర్భంగా సీఐకి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటాన్ని బహూకరించి అనంతరం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నేతలు రేణయ్య, బాలాజీ, రవీందర్, ప్రదీప్‌రెడ్డి, భారత్ చారి, అనంతాచారి ఉన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

కల్వకుర్తిరూరల్, ఫిబ్రవరి 10 : పట్టణంలోని బహిరంగంగా పేకాట అడుతున్న నలుగురిని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఓ ఇంటి సమీపంలో పలువురు పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకుని వారి నుంచి రూ.3,200 సీజ్‌చేసి వారిపైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఎస్సైకి సన్మానం

వంగూరు, ఫిబ్రవరి 10 : నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మహేందర్‌ను ఎంఆర్‌పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు నిరంజన్, నాయకులు సైదులు, జంగయ్య పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం వద్దు

చారకొండ, ఫిబ్రవరి 10 : గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం చేయొద్దని ప్రత్యేక అధికారి, తాసీల్దార్ ప్రమీల అన్నారు. శనివారం మండలంలోని జూపల్లిలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్యయాదవ్ పాల్గొన్నారు.

## ఎన్నికల్లో సత్తా చాటాలి

వెల్దండ, ఫిబ్రవరి 10 : రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని అసెంబ్లీ ఇన్‌చార్జి ఆంజనేయులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో పార్టీ మండల అధ్యక్షుడు అనిల్‌కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

## విద్యార్థులకు పండ్లు పంపిణీ

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 10: ఎంపీపీ జన్మదినాన్ని పురస్కరించుకొని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు శనివారం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు వెంకటేశ్వర్‌రెడ్డి, సత్యం, మాజీ ఎంపీటీసీ నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణ, బాలింగాచారి, రాజు, ధర్మేందర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును
★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

COMMERCIAL FOR SALE
★సికింద్రాబాద్, S.D. రోడ్, స్వప్నలోక్-సూర్యకిరణ్ కాంప్లెక్స్, 500 Sft., ఆఫీస్/గోడౌన్, 5వ అంతస్తు, సపరేట్ బాత్‌రూమ్, లిఫ్ట్/పార్కింగ్ కలిగిన కమర్షియల్ స్పేస్ అమ్మకం కొరకు కలదు. సెల్: 9246242210.
NT-319436

ప్లాట్లు కొనబడును
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంప్, గుంతపల్లి, బాటసింగారం, తుర్కయాంజల్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794